గొర్రెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

మునిపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త: మండలంలోని ముక్త్యాసారం గ్రామానికి చెందిన యాదవులకు రెండవ విడత గొర్రెలను శుక్రవారం ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన యాదవులకు 12 గొర్ల యూనిట్లను లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ గొర్రెలను సాకుతూ ఆర్థికంగా స్థిపరడేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గొర్రల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు గుర్తు చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మండల అధ్యక్షులు విజయ్‌కుమార్, గ్రామ కమిటి అధ్యక్షులు గోపాల్, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

పాపన్నపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుడు పురుగుల మందు తాగి బలవన్మరణం పొందిన సంఘటన మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం... గ్రామానికి చెందిన డాకూరి గోపాల్ (25) ఆర్థిక సమస్యలతో ఈ నెల 11వ తారీఖు రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి బయటకు పోయి గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడన్నారు. విషయం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషయమంగా ఉండటంతో హైద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారన్నారు. గాంధీలో చికిత్స అందుకుంటూ ఈ నెల 17వ తేది సాయంత్రం గోపాల్ కానరాని లోకాలకు చేరిపోయడన్నారు. మృతుడి భర్య సంతోష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి వివరించారు.

పోసానపల్లిలో వృద్ధురాలి సమస్యను తెలుసుకుంటున్న మాజీ డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహా తనయ త్రిష

పోసానిపల్లిలో పల్లె పల్లెకు మీ ఆడబిడ్డ

సమస్యలను అడిగి తెలుసుకున్న త్రిష

చౌటకూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త: పల్లె పల్లెకు మీ ఆడబిడ్డ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని పోసానపల్లి గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహా తనయ త్రిష ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు త్రిష మాట్లాడుతూ 9 ఏండ్ల బిఆర్ఎస్ పాలనీలో పోసానపల్లికి చేసింది శూన్యమని విచారం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులకే దళిత, బిసి బంధు అందచేశారని ఆరోపించారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి, ఉపాధ్యక్షులు రామగౌడ్, కార్యదర్శి బాలరాజ్ గౌడ్, గ్రామ కమిటి అధ్యక్షులు ప్రభాకర్, గ్రామ యూత్ అధ్యక్షులు రమేష్, మహిళా అధ్యక్షురాలు పల్లవి జయరాంరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు సుభాష్‌రెడ్డి, కార్పోల్ మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, పత్తి రాములు, బిసి సెల్ అధ్యక్షులు గణేష్, మైనార్టీ ఉపాధ్యక్షులు కైసారి, నాయకులు క్రిష్ణ, రఘు, జావిద్, దుర్గయ్య, గోపాల్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందివ్వాలి

-మెదక్-తిరుపతికి ప్రత్యేక రైలు నడపండి
-ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి విజ్ఞప్తి

డీఆర్‌యూసీసీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఆగస్టు18 ప్రభాతవార్త: రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ మెదక్ నుండి తిరుపతికి కొత్త రైలు నడపాలని డీఆర్‌యూసీసీ సభ్యురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం 68వ డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం (డీఆర్‌యూసీసీ) హైదరాబాద్ భవన్‌లో జరిగింది. బోర్డు సభ్యురాలి హోదాలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఈ సమావేశానికి హాజరై రైల్వే అధికారులకు 15 అంశాలపై వినతిపత్రం సమర్పించారు. అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అక్కన్నపేట నుండి మెదక్ వరకు విద్యుద్ధీకరణ లైన్, చేగుంట వడియారం-మెదక్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, అక్కన్నపేట, మీర్జాపల్లి వద్ద అజంతా, రాయలసీమా ఎక్స్‌ప్రెస్‌లు నిలపాలని కోరారు. మెదక్ రైల్వే స్టేషన్‌లో స్టాల్స్ టెండర్ వేయాలని తెలిపారు. లక్ష్మాపూర్ రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్, లైట్లు, సంకాపూర్ రైలేవ స్టేషన్‌ను పున:ప్రారంభించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఈసీఎం సెక్రటరీ, వై. బాలాజీ కిరణ్, డీఆర్‌యూసీసీ భ్యులు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

కౌడిపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:

జైజవాన్...జై కిషాన్ అనే నినాదాంకు వన్నె తీసుకురావాలంటే డా. రామానాయుడు గ్రామీణ వ్యవసాయ విద్యాసంస్థలో ఆరు నెలలు నూతన సాగుపై శిక్షణ పొందిన రైతు గ్రామీణ రైతుకు వెన్నుముకలా ఉంటే అధిక దిగుబడులు సాధ్యం అయితీరుతాయని డా. రామానాయుడు విజ్ఞాన విద్యసంస్థల అధ్యక్షులు, ప్రముఖ సిని డైరెక్టర్ డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం నాడు తునికి గ్రామ సమీపంలో గల డా.రామానాయుడు గ్రామీణ వ్యవసాయ విద్యాసంస్థలో ఆరు నెలల పాటు నూతన వ్యవసాయ సాగుపై ఉచితంగా శిక్షణ పొందిన గ్రామీణ విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణి కార్యక్రమాన్నికి డా. సురేష్ బాబు, ఎన్ఐహెచ్ఎం డైరెక్టర్ డాక్టర్ సాగర్ హన్మాన్‌సింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. శిక్షణ పొందిన విద్యార్థులను ఉద్దేశించి ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి డాక్టర్ ఎన్ఐహెచ్ఎం డాక్టర్ సాగర్ హన్మాన్ సింగ్ మాట్లాడుతు కృషి ఉంటే మనుషులు ఋషులు కాగలరని, అలాగే శిక్షణ పొందిన విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, రైతులకు వ్యవసాయ సాగు పై నూతన పద్ధతులను తెలియపర్చుతూ, సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. అనంతరం ఆరు నెలలు శిక్షణ పొందిన 34 మంది విద్యార్థులకు ముఖ్య అతిథులుగా వచ్చిన సాగర్ హన్మాన్ సింగ్, డా. సురేష్ బాబుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను పంపిణి చేశారు. వీరితోపాటు సిఎన్ఆర్ హ్యుమన్ రైట్స్ మేనేజర్ కాన్వార్ గోగై, విజ్ఞాన జ్యోతి విద్యసంస్థల ఉపాధ్యక్షులు కోడే దుర్గా ప్రసాద్, కార్యదర్శి జేఎస్ రావు, రామానాయుడు ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ అర్జున్‌రావు, సిఈఓ సత్యసాయి శ్రీనివాస్ రావు, పిఆర్వో జగదీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాసంస్థల సిబ్బంది తదితరలు పాల్గొనా ్నరు.

శిక్షణ పొందిన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎన్ఐహెచ్ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హన్మాన్ సింగ్

పాపన్నగౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా,ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, ఆగస్టు18 ప్రభాతవార్త:

తెలంగాణ ఛత్రపతి శివాజీగా పేరొందిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ 13వ శతాబ్దంలో బడుగ బలహీన వర్గాల కోసం, సమాన హక్కుల కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. భూమి హక్కుల కోసం పెత్తందారులు, జాగర్దారుల నిరంకుశ పాలనను ఎదురించి పోరాడిన యోధుడు, పోరాట పటిమతో సైన్యాన్ని తయారు చేసి బ్రిటీష్ ప్రభుత్వంతో పోరాడి స్వాతంత్ర్య సంగ్రామంలోనూ పాల్గొన్నారని తెలిపారు. అన్ని కులాలతో సైన్యం ఏర్పాటు చేసి రాజులను ఎదరించి కాకతీయ కోటను ఆక్రమించి గోల్కొండ కోట వరకు జయించారన్నారు. బడుగ బలహీన వర్గాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనోసన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వెనెక బడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి కోసం ప్రత్యేక గురుకులాల ఏర్పాటు, సంక్షేమ పథకాల అమలు, ఆసుపత్రుల నిర్మాణం వంటివి ఎన్నో చేపట్టడం జరిగిందన్నారు. పాఠశాలలతో పాటు హాస్టళ్లు, విద్యాలయాలు నిర్మించి అందరు ఎదిగేలా అవకాశాలు కల్పించామన్నారు. ఆయన సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యనరకమలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో పద్మశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, ఎక్సైజ్ సూపరింటిండెంట్ రజాక్, సీఐ నరేందర్‌గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారులు శంకర్ నాయక్, నాగరాజుగడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది కృష్ణాగౌడ్, కౌన్సిలర్ దొంది లక్ష్మీ ముత్యంగౌడ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మెట్టు గంగారాం, వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు, గీతా కార్మికులు, సంఘం సభ్యులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గెరిల్లా సైన్యంతో గోల్కొండను ఆక్రమించుకున్న పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

మెదక్ అర్బన్, ఆగస్టు18 ప్రభాతవార్త:

ఎనిమిది మందితో ప్రారంభమై 12 వేల మంది గెరిల్లా సైన్యంతో గొల్కొండను ఆక్రమించుకున్న పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా మెదక్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కుల వృత్తి కొనసాగిస్తుండగా కల్లు తాగి డబ్బులు ఇవ్వకపోవడంతో తన మిత్రులతో కలిసి తిరగబడి డబ్బులు వసూలు చేశారని, అక్కడ నుంచి ప్రారంభమైన ఉద్యమాన్ని మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా కొనసాగిస్తూ అట్టడుగు వర్గాలకు అండగా ఉంటూ గోల్కొండను పరిపాలించే స్థాయికి ఎదిగారన్నారు. అప్పట్లోనే ఢిల్లీలో మొఘల్ సామ్రాజ్యానికి పన్ను కట్టి గోల్కొండను పాలించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కేసీఆర్ ప్రభుత్వం లండన్‌లో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటాన్ని, ఆయన పోరాట పటిమను గుర్తించి అధికారికంగా జయంతిని నిర్వహిస్తుందన్నారు. గౌడ కులస్తులకు ఈత చెట్లు నాటుకునేందుకు స్థలం కేటాయించామన్నారు. బీసీ బంధును కూడా తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, నరేందర్‌గౌడ్, నాగరాజుగౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది కృష్ణాగౌడ్, కౌన్సిలర్లు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో...

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

సిద్ధిపేటలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకులను గౌడ సంఘాలు, ప్రజాసంఘాల అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అయన చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సిద్దిపేట సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు బైపాస్ రోడ్డులో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్ అధ్వర్యంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన పాపన్నగౌడ్ 373వ జయంతి కార్యక్రమంలో అమె పాల్గొని అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమె మాట్లాడుతూ పాపన్న అశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. బిఆర్ఎస్ సర్కారు దళిత, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె బాలకిషన్ తదితరులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అనగోని వినోద్‌గౌడ్, వడ్లకొండ సాయిగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు ప్రకాష్‌గౌడ్, బీసీ వెల్ఫేర్ అధికారి మురళి, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో..

జిల్లా కలెక్టరేట్ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను బీసీఈ సంక్షేమశాఖ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమశాఖ అధికారి మురళి, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం అయన చేసిన కృషి చరిత్రలో నిలిచిందన్నారు.
గొప్ప పోరాట యోధుడు పాపన్నగౌడ్ అన్నారు.

డీసీసీ ఓబీసీ సెల్ అధ్వర్యంలో ..

డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ అధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎన్సాన్‌పల్లి చౌరస్తాలలో గల అయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అర్షద్, మున్నా, మిద్దె ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

రెవెన్యూ జేఏసి ఆధ్వర్యంలో రాస్తారోకో
ఎక్కడికక్కడే నిలిచిన వాహనాలు

గాంధీ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న రెవెన్యూ జేఏసి నాయలకులు

చేర్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త : అన్ని అర్హతలు కలిగి ఉన్న చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని స్థానిక గాంధీ సెంటర్ వద్ద రహదారిపై గంటపాటు అఖిలపక్షం, జేఏసి ఆధ్వర్యంలో భారిఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ జేఏసి చైర్మన్ రామగళ్ల పర మేశ్వర్, పూర్మ ఆగంరెడ్డి, మద్దూరు జెడ్పీటీసి గిరికొండ ల్‌రెడ్డి, సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్‌లు పాల్గొని మాట్లాడుతూ ఒకప్పుడు తాలూకాగా నియోజకవర్గ కేంద్రంగా ఒక వెలుగు వెలిగిన చేర్యాల రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు కొంత మంది స్వార్థ రాజకీయాలతో ఈ ప్రాంతాన్ని ముక్కలు చెక్కలుగా చేశారన్నారు. నియోజవర్గం జనగామ, ఎంపి భువనగిరి, వ్యవసాయ డివిజన్ గజ్వేల్,ఏసిపి, విద్యుత్ హుస్తాబాద్ డివిజన్, జిల్లానేమో సిద్దిపేటలకు ఇలా ముక్కలుగా చేసి ఈ ప్రాంతాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని గత ఐదు సంవత్సరాల నుండి జేఏసి, అఖిలపక్షం ఆధ్వర్యంలో అనేక ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు వినతి పత్రాలు అందజేసి చేసి 56 గ్రామపంచాయతీలు తీర్మానం చేసి స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మంత్రి హరిష్‌రావులకు అందజేసినప్పటికి కనీసం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత బీఆర్ఎస్ నాయకులు పట్టించుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉడుముల భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, కొంగరి వెంకటమావో, తాడెం ప్రశాంత్, బిజ్జరాము, చంద శ్రీకాంత్, దాసరి కళావతి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, చెవిటి లింగం, బుట్టి సత్యనారాయణ, చింతల మల్లేశం, దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావును కలిసిన బిఆర్ఎస్ ప్రముఖులు

కృతజ్ఞతలు తెలిపిన ఎంపి, ఎమ్మెల్యే, నాయకులు

మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎంపి, ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: చెరుకు రైతుల బకాయిలు ఇప్పించడంలో కృషి పల్ని సఫలీకృతులైన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు బిఆర్ఎస్ ప్రముఖులు శుక్రవారం కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. హైద్రాబాద్‌లోని మంత్రి హరీష్‌రావు నివాసానికి ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, నాయకులు ఢిల్లీ వసంత్‌లు పార్టీ నాయకులతో కలిసి చేరుకుని మంత్రికి పూలబోకేలు అందించి బిల్లులు చెల్లించేలా సహకరించనందుకు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నుంచి రైతుల ఖాతాల్లో బకాయిలను కర్మాగార యాజమాన్యం క్రెడిట్ చేస్తోందని సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ తెలిపారు. కార్యక్రమంలో ఇండస్ట్రీయల్ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గుండప్ప, షేఖ్ ఫరీద్, సయ్యద్ మోహియోద్దిన్, నామ రవికిరణ్, పాండురంగారెడ్డి, కేనర్సింలు, రవీందర్, గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందోలు గులాబీ దళంలో అసమ్మతి సెగలు

ఏకమవుతున్న అసంతృప్త నేతలు

హైద్రాబాదు శివారు ప్రాంతంలోని ఓ ఫాంహౌస్‌లో సమావేశమైన అందోలు బిఆర్ఎస్ అసంతృప్తి నేతలు

జోగిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: అందోలు గులాబీ దళంలో అసంతృప్తి సెగలు బయట పడ్డాయి. ఇన్నాళ్లు నివురుగప్పిన నిప్పులా ఉన్న అసంతృప్త నేతలు ఒక్కొక్కరుగా ఏకమవ తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయంగా అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. ఈమేరకు అధికారపార్టీకి చెందిన అసంతృప్తనేతలు కొందరు హైద్రాబాదు శివారుప్రాంతంలో గురువారం రహస్యంగా సమావేశమై భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేసుకున్నారు. అందోలులో స్థానికుడు శాసనసభ్యుడయ్యారని సంతోషించినప్పటికీ, ఆ ఆనందం ఆదిలోనే ఆవిరైపోయిందని అసంతృప్త నేతలు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. అందోలు నుంచి గెలుపొందిన చంటి క్రాంతికిరన్ ఆయన గెలపునకు కృషి చేసిన నాయకులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో తమకు ఎలాంటి గుర్తింపులేకుండా పోయిందని, ఎంత సర్దుకు పోదామనుకున్నాకూడా ఆయన వ్యవహారతీరులో మార్పురావటంలేదని, అందుకే ఆయనకు వ్యతిరేకంగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయంచుకున్నట్లు తెలిసింది. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో తమను ఏనాడు పట్టించుకోలేదని, ప్రజా సమస్యల్ని పట్టించుకోవటంలేదని, ఆయన గెలపుకోసం కష్టపడినవారికి ప్రస్తుతం పార్టీలో విలువలేకుండా పోయిందని, ఎట్టిపరిస్థితుల్లో క్రాంతికిరన్‌కు మళ్లీ అందోలులో అవకాశం రాకుండా అన్నిరకాల ప్రయత్నాలు చేయాలని తీర్మానించుకున్నట్లు తెలిసింది. సిట్టింగులకే మరోసారి అవకాశం ఇస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన సందర్భంలో ఎట్టి పరిస్థితుల్లో క్రాంతికిరన్‌కు అందోలు నుంచి టిఆర్ఎస్ టికెట్ ఇవ్వొద్దని హైకమాండ్‌కు వివరించేందుకు తీర్మానించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. సాధ్యమైనంత మట్టుకు క్రాంతికిరన్‌కు అందోలు నుంచి టికెట్ ఇవ్వకుండా అడ్డుకుంటామని, ఒకవేళ తమను కాదని మళ్లీ ఆయనకే టికెట్ ఇస్తే ఆయన ఓటమికి తమ శాయశక్తులా కృషి చేస్తామని వారు పేర్కొంటున్నారు. ప్రస్తుతానికి కేవలం కొంతమందిమే సమావేశమైనప్పటికీ తమవెంట రావడానికి నియోజకవర్గంలోని అసంతృప్తనేతలు చాలామంది సిద్ధంగా ఉన్నారని పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్నవారిలో ఐదు మందితో ఓ కమిటివేసుకుని, దానికి అందోలు ఆత్మగౌరవ కమిటి అధ్యక్షులు వీరభద్రారావును కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. ఆయన మార్గ నిర్దేశంలో మున్ముందు క్రాంతికిరన్‌కు వ్యతిరేకంగా నియోజకవర్గంలోని అసంతృప్త నేతలను ఏకంచేసి, క్రాంతికిరన్‌కు టికెట్ రాకుండా చేస్తామని, ఒకవేళ ఆయనకే బిఆర్ఎస్ టికెట్ ఇస్తే క్రాంతి ఓటమికి తీవ్రంగా కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు అసంతృప్త నేతలు పేర్కొంటున్నారు. మొత్తానికి అందోలు గులాబీ దళంలో అసమ్మతి సెగలు అంటుకున్నాయి. మున్ముందు అందోలు బిఆర్ఎస్‌లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్సిందే!

ఓడిఎఫ్‌లో గద్దర్ సంతాప సభ

కంది, ఆగస్టు 18, ప్రభాతవార్త: మండలంలోని ఎద్దుమైలారం ఓడిఎఫ్‌లో జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం గద్దర్ సంతాప సభను నిర్వహించారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ హాజరై గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రజలను తన పాటలతో చైతన్యం తీరు ఆమోఘనమి వక్తలు కొనియాడారు. గద్దర్‌పై కళాకారులు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు సరళ పుల్లారెడ్డి, ఎంపిటిసి సభ్యులు వరకుమార్, శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాంరెడ్డి, సుధీర్‌రెడ్డి, ప్రభుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన ఆత్మ గౌరవానికి ప్రతీక సర్వాయి పాపన్నగౌడ్

జయంతి సభలో నాయకులు

అమీన్‌పూర్, ఆగస్టు18 ప్రభాతవార్త: బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీకగా నిలిచారని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహాగౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో శుక్రవారం పాపన్నగౌడ్ జయంతిని గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందారం నర్సింహాగౌడ్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా ఆయన జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వీరేశంగౌడ్, సత్యనారాయణగౌడ్, లింగంగౌడ్, రాములుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణగౌడ్, యాదగిరిగౌడ్, మురళిగౌడ్, యువ నాయకులు భరత్‌గౌడ్, సందీప్‌గౌడ్, రాకేష్‌గౌడ్, సాయిగౌడ్, వివిధ కాలనీల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కొల్చారంలో...

కొల్చారం, ఆగస్టు 18 ప్రభాతవార్త: గౌడ కులస్తుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఐ మహమ్మద్ గౌస్, గౌడ సంఘం మండల అధ్యక్షులు నాయిని వెంకట్‌గౌడ్ గజిని, సీఎం పర్యటన మండల ఇంచార్జి, మార్కుక్ ఎంపీపీ పాండుగౌడ్ అన్నారు. శుక్రవారం కొల్చారంలోని బస్టాండ్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయతి వేడుకలను గౌడ సంఘం మండల అధ్యక్షులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రుతుపురం శేఖర్‌గౌడ్, ముత్యంగారి సంతోష్, సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్, పాల్వంచ రామకృష్ణగౌడ్, పాలట అశోక్‌గౌడ్, కొమ్ముల యాదాగౌడ్, కొమ్ముల సురేష్, రాజాగౌడ్, నర్సింలు, పాలట దుర్గాప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో...

పెద్దశంకరంపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త: పెద్దశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళిపంతులు, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, నాయకులు సురేష్‌గౌడ్, రామకృష్ణగౌడ్, ప్రవీణ్‌గౌడ్, సతీష్‌గౌడ్, విఠల్‌గౌడ్, శంకర్‌గౌడ్, పెరుమాండ్లుగౌడ్, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నార్సింగిలో...

నార్సింగి, ఆగస్టు 18, ప్రభాతవార్త : మండల కేంద్రంలో శుక్రవారం సర్దార్ పాపన్న 373వ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానికి ఎస్ఐ అహ్మద్ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూల మాలలువేసి ఆశయాలు నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సర్దారన సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ ఆకుల సుజాత, గౌడ సొసైటీ చైర్మెన్ శంకర్‌గౌడ్, మాజీ ఎంపిపి ఆకుల మల్లేశం గౌడ్, గౌడ సంఘం నాయకులు గౌడ స్వామిగౌడ్, పృథ్వీరాజ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బీమాగౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో...

వెల్దుర్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త: తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక, మొఘలాయిల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్‌లు అన్నారు. శుక్రవారం వెల్దుర్తిలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రేణుక ఎల్లమ్మ దేవ స్థానం ఉన్నత పాఠశాల గ్రౌండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు శ్రీనివాస్‌గౌడ్, సంజీవగౌడ్, వెంకటేష్‌గౌడ్, దుర్గాగౌడ్, సత్యనారాయణగౌడ్, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, నరేందర్‌గౌడ్, బాలాగౌడ్, భిక్షపతిగౌడ్, చిరంజీవి, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లిలో...

కౌడిపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త: సర్దార్ సర్వాయి పాపన్నగౌడు 373 జయంతి ఉత్సవాలను కౌడిపల్లిలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద శుక్రవారం గౌడు సంఘం మండల అధ్యక్షుడు బాలగోని సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఆశయసాధనకు అందరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల యూత్ అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, మధుగౌడ్, దశరథ్‌గౌడ్, మండల తెలంగాణ గౌడు సంఘం నాయకులు పొన్నం మనోహర్‌గౌడ్, సత్యా గౌడ్, ఓబలాషి లక్ష్మినారాయణగౌడ్, పుండరీకంగౌడ్, చంద్రం వెంకటేశ్‌గౌడ్, ఓబలాషి రమేష్‌గౌడ్, కలాలి కిషన్‌గౌడ్, కలాలి శేఖర్‌గౌడ్, నర్సాగౌడ్, కిషోర్‌గౌడ్, రవిందర్‌గౌడ్, అరవింద్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, పొన్నం బాలాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రమేష్

చర్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ రమేష్

వెల్దుర్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని చర్లపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్‌లో భాగంగా వారు పనిచేస్తున్న పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి వివరాలను తెలుసుకున్నారు.అలాగే పారిశుద్ధ్యం, వైకుంఠధామాలు, వివిధ నిర్మాణ పనుల వివరాలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో రవిప్రసాద్, తూప్రాన్ సీఐ శ్రీధర్, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, ఎంపీవో విజ్ఞేశ్వర్, పంచాయితీ కార్యదర్శి ఉన్నారు.

సెకండ్ ఎఎన్ఎంల సర్వీసులను క్రమబద్ధీకరించాలి

-కాంగ్రెస్ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ

సెకండ్ ఏఎన్ఎంలకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 18 ప్రభాతవార్త: రెండవ ఏఎన్ఎం ఉద్యోగుల సర్వీసులను వెంటనే క్రమబద్ధీకరించాలని కాంగ్రెస్‌నేతలు చౌదరి సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ డిమాండ్‌చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదురుగా జరుగుతున్న ఆందోళనకు వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పేరిట శ్రమ దోపిడీ జరుగుతుందన్నారు. స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే ఉద్యోగుల శ్రమను దోచుకుంటుందని మండిపడ్డారు. చాలీచాలని వేతనాలతో చిరు ఉద్యోగుల బతుకులు కునారిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెకండ్ ఏఎన్ఎం ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రమేష్, డాకి స్వామి, అల్లాడి వెంకటేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లోకి...

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని చీలపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. చీలపల్లి గ్రామానికి చెందిన రాయిని చిన్నవిఠల్, రైన్ గోపాల్, చాకలి సంగయ్య, విఠల్, దుర్గయ్య, సాయిలు, కుమార్, సాయిరెడ్డి, భూమిరెడ్డి, లక్ష్మణ్, రవీందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు, సర్పంచి ప్రకాష్, ఎంపీటీసీ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా మారిన బిఆర్ఎస్ ప్రభుత్వం

బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్

మాట్లాడుతున్న కోణం విఠల్

పెద్దశంకరంపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త: భూసేకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా వ్యవహరిస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శుక్రవారం పార్టీకార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, గతంలో టీడీపీ, కాంగ్రెస్‌ప్రభుత్వాల హయాంలో రైతులకు ఇచ్చిన అసైన్డ్ భూములను ప్రస్తుత ప్రభుత్వం ఆక్రమించుకుంటుందని మండిపడ్డారు. రైతుల భూములను లాక్కొని వాటిని మళ్లీ ప్రభుత్వమే అమ్మడం విడ్డూరని విమర్శించారు. పెద్దశంకరంపేటలోని 217 సర్వే నెంబర్‌లో తన భూమిని అధికారులు తీసుకుంటున్నారన్న భయంతో పెద్దశంకరంపేటకు చెందిన నారాయణ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ రైతు మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఇక్కడి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఇప్పటికైనా పెద్దశంకరంపేటలో 2217 సర్వే నెంబర్‌లో సర్వే సక్రమంగా చేపట్టి రైతులందరికీ న్యాయం జరిగేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యనరకమంలో మండల బీజేపీ నాయకులు శ్రావణ్‌కుమార్, మంగలి కృష్ణ, దమ్ము సాయిలు, అనిల్, బొగడాల కృష్ణ, కుమార్, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇళ్ల బాధితులకు చెక్కులు పంపిణీ

నార్సింగి, ఆగస్టు 18, ప్రభాతవార్త : నార్సింగి మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్వో కార్యాలయంలో జడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి చేతుల మీదుగా వర్షానికి కూలిన ఇండ్ల బాధితులకు తహశీల్దార్‌కు దరఖాస్తు చేసుకున్న 27 మందికి ఒక కుటుంబానికి 3200 రూపాయల చొప్పున చెక్కులు ఇవ్వడం జరిగిందని జడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం నూతనంగా వచ్చి తహశీల్దార్ షేక్ కరీంను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, శేరిపల్లి సర్పంచ్ చెప్యాల మల్లేశం, సంకాపూర్ ఉపసర్పంచ్ అనిల్‌గౌడ్, మాజీ వైస్ ఎంపిపి ఆకుల మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా వాల్‌పోస్టర్ విడుదల

రామాయంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల సాధనకై తపస్ రామాయంపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 21న తలపెట్టిన మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి రాగి రాములు, రామాయంపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మెట్టు శేఖర్, నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు సుదర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిరాములు, నవీన్‌గౌడ్‌లున్నారు.

మహధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అమీన్‌పూర్‌లో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కొల్చారంలో...

పెద్దశంకరంపేటలో...

నార్సింగిలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసిన ఎస్ఐ, ఎంపిటీసీ

వెల్దుర్తిలో...

కౌడిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో....

గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి

టిపిసిసి నేతలు మ్యాడం బాలకృష్ణ, సుప్రభాతరావు

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నశంకరంపేట,ఆగస్టు 18, ప్రభాతవార్త: ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ,సుప్రభాతరావులు అన్నారు. శుక్రవారం నాడు మండల పరిధి గవ్వలపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీల ఫోరం కార్యాలయాన్ని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలకు వివరించి సంస్థాగతంగా పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాల్సిన భాద్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఇచ్చిన హామిలను నేరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని, నిరుద్యోగుల జివితాలతో ఆడుకున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు, తోత్తులకు రెండు పడుక గదులు ఇళ్లు, గృహలక్ష్మీ పథకాలు అందుతున్నాయని, పేదవారు ఇంకా పేదవాడిగానే మిగిలిపోతున్నాడన్నారు. రాష్ట్ర ప్రజలకు ఉచిత విద్య, విద్యుత్తు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ గతంలోనే అందించిందని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీల నాయకులు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు శివకుమార్, ఎంపీటీసీలు ప్రసాద్‌గౌడ్, గొండ స్వామి, పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అశోక్,పార్టీ సినియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, సిద్దాగౌడ్, రవిచంద్,మున్యానాయక్, నవీన్,గణేష్,వెంకటేశం,శ్రీనివాస్‌గౌడ్, చంద్రయ్య, మహేష్, సత్యనారాయణ, సిద్దిరాములు,శ్రీనివాస్, యాదగిరి,పోచయ్య, నారాయణ, రెడ్యానాయక్, శంకర్, నర్సింలు,రాములు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ హయాంలోనే దేవాలయాల అభివృద్ధి

చిన్నశంకరంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ హాయాంలోనే దేవాలయాల అభివృద్ధికి పెద్దపీఠ వేసినట్లు బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. శుక్రవారం నాడు మండల పరిధి వెంకట్‌రావుపల్లిలోని సోమేశ్వర గుడి కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సోమురెడ్డి, సర్పంచి లచ్చపతి, సుధాకర్‌రావు, మండల నాయకులు మల్లేషం, సత్యం, రమేష్,సుధాకర్‌నాయక్, వడ్ల శ్రీనివాస్, రాధాకిషన్, తోట రమేష్, ఇమ్మడి నరేష్, అంబిసురేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడి చిత్రపటానికి క్షీరాభిషేకం

రామాయంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: రామాయంపేట పట్టణ సహకార సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడి నాయకత్వంలో పార్లమెంట్ సమావేశంలో కులవృత్తులను చేసుకోని జివనం సాగిస్తున్న వారికి లబ్ధి చేకూరే పథకాన్ని సెప్టెంబర్ 17వ తేదిన ప్రారంభిస్తున్న తరుణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పాలాభీషేకం చేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా స్వర్ణకారసంఘం ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్‌చారి, రామాయంపేట పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఎల్దీ లక్ష్మీనారాయణచారి, రాష్ట్ర కార్యదర్శి నెమలి శ్రీనివాస చారి, ఇష్టాపురం రామక్రిష్ణ, రంగాల ముకుందచారి, గుడికందుల రవీందర్‌చారి, నక్క లక్ష్మీకాంత్, రాయారావు కిరణ,రాయరపు నాగచారి, సల్మెడ అజయ్, ముత్యాల బాలచంద్రం, నక్క భరత్ స్వర్ణకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మోడి చిత్రపటానికి పాలాభీషేకం చేస్తున్న దృశ్యం



జహీరుద్దీన్‌కు నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

సేవాదళ్ కాంగ్రెస్ సెక్రటరీగా జహీరుద్దీన్

రామాయంపేట,ఆగస్టు 18, ప్రభాతవార్త: మెదక్ జిల్లా టీపీసీ సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా మహ్మద్ జహీరుద్దీన్ ఎన్నికైనట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జహీరుద్దీన్‌కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జహీరుద్దీన్ మాట్లాడుతూ మెదక్ జిల్లా టీపీసీ సెవాదళ్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరిగా నియమించడానికి సహకరించిన టీపీసీసీ ఐబీసీ సెల్ మెదక్ జిల్లా చైర్మన్ పల్లె రామచందర్‌గౌడ్‌కు, డీసీసీ అధ్యక్షులు తిరుపతిరెడ్డికి, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చింతల యాదగిరి, రామ్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బిసి సెల్ మండల అధ్యక్షుడిగా రమేష్

రమేష్‌కు నియామక పత్రం ఇస్తున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

చిన్నశంకరంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా శాలిపేటకు చెందిన రమేష్‌ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం అతనికి నియామక పత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పోతరాజు రమణ, మాజీ సర్పంచి శ్రీమన్నారాయణ ండ్డి, వెంకట్‌గౌడ్,ఉదయ్ పాల్గొన్నారు.

పోలీసు కళాజాత బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

కొల్చారం, ఆగస్టు 18 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మేలుకొలుపు పోలీసు కళాజాత బృందం ఆధ్వర్యంలో బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహమ్మద్‌గౌస్ పాల్గొని మాట్లాడుతూ బాల బాలకలకు సమాజంలో చదువు, అమ్మ నాన్నల విలువ, విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవడానికి మంచి విషయాలను తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ ఉపయోగం, బాల్య వివాహాలు, సైబర్ నేరాల గురించి పోలీసు కళాజాత బృందం ఆట పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృంద సభ్యులు సురేందర్, జనార్ధన్ పోలీస్ సిబ్బంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

145వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు

రామాయంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త:

రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 145వ రోజులకు చేరుకున్నాయి. ఈ రిలే నిరాహార దీక్షలకు విశ్వకర్మ సంఘ సభ్యులు వారి సంపూర్ణ మద్దతును తెలియచేశారు. జేఏసి నాయకులు మాట్లాడుతూ రామాయంపేటను రెవెన్యూ డివిజన కేంద్రంగా ఏర్పాటు చేయాలని రామాయంపేట పట్టణ ప్రజలు ఏడు సంవత్సరాలుగా అడుతున్నప్పటికి ప్రభుత్వం స్పందించక పోవడం బాధకరమన్నారు. ఇప్పటికైన ప్రజల అభిష్టం మేరకు మెదక్ కలెక్టరెట్ భవన ప్రారంభోత్స వానికి వస్తున్న సీఎం కేసీఆర్ చేత రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ సభ్యులతో పాటు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న ఎంపీపీ పాండుగౌడ్

కొల్చారం, ఆగస్టు 18 ప్రభాతవార్త: ఈ నెల 23న సిఎం కెసిఆర్ మెదక్ పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి, మార్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, పార్టీ సీనియర్ నేత ముత్యంగారి సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం కొల్చారంలోని జైన దేవాలయంలో సిఎం కెసిఆర్ మెదక్ పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలం నుండి 5 వేల మందిని సిఎం సభకు తరలించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, సిఎం కెసిఆర్ బహిరంగ సభకు అంచనాలకు మించి జనం రావడానికి ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. సుమారు 5 వేల మందిని తరలించాలని అనుకున్నామని, 7 వేలకు పైగా వచ్చే అవకాశం ఉందని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు కాశీనాథ్, సర్పంచులు విష్ణువర్ధన్‌రెడ్డి, గోదావరి, ఎంపీటీసీ రామచందర్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ నేతలు కొమ్ముల యాదాగౌడ్, సోమ నర్సింలు, రుతుపురం శేఖర్‌గౌడ్, సాయిని సిద్దిరాములు, సందీప్, గోవర్ధన్‌రెడ్డి, జెంగెటి పోచయ్య, సుధీర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వడ్ల పాండు, కొమ్ముల సురేష్‌గౌడ్, శ్రీను, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

జప్తి శివనూర్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నార్సింగి, ఆగస్టు 18, ప్రభాతవార్త : మండల పరిధిలోని జప్తిశివనూర్ గ్రామంలో గురువారం సాయంత్రం ఎంఎస్ఎస్‌వో చైర్మన్ మైనంపల్లి రోహిత్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. సర్పంచ్ షేక్‌షరీఫ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి నుండి గ్రామ పంచాయతీ వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించి, టపాకాయలు పేలుస్తూ మైనంపల్లి రోహిత్‌కు స్వాగతం పలికారు. వాటర్ ప్లాంట్‌తో పాటు నూతన బోరును రోహిత్ ప్రారంభించారు. అంతే కాకుండా అనాధ పిల్లలకి ఒక్కరికి పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ బాండును, రూ. 25 వేల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎస్‌వో కార్యకర్తలు రుక్మొద్దీన్, మాజీ సర్పంచ్ అంజయ్య, శంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి, ఎండి మున్వర్, గణేష్, చందు,బిక్షపతి, నాగేష్‌యాదవ్, పోచయ్య, బి.భూమయ్య పాల్గొన్నారు.

వెల్దుర్తి తహసీల్దార్‌గా తులసీ రాం

వెల్దుర్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త: వెల్దుర్తి మండల నూతన తహశీల్దార్‌గా వి. తులసీ రాం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన అల్లాదుర్గం మండలం నుండి వెల్దుర్తికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ తులసీ రాం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

రంగంపేట ఉన్నత పాఠశాలను పరిశీలించిన డిఇవో

కొల్చారం, ఆగస్టు 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మండల విద్యాధికారి నీలకంఠంతో కలిసి ఆకస్మికంగా సందర్శించ

ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చాలని బిజెపి ఆందోళన

హుస్నాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నేతలు ఆందోళనకు దిగారు. ఈ మేరకు ప్రభుత్వ దిష్టి బొమ్మను బిజెపి నాయకులు దగ్ధం చేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీ మరిచార న్నారు. అలాగే దళితులకు దళితబంధు, మూడెకరాల భూమి, గిరిజన బంధు, ఇపుడేమో బిసిబంధు అంటూ కొత్త నాటకానికి తెరతీసాడని మండిపడ్డారు. తక్షణమే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుతూ ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, కోమటి సత్యనారాయణ, వంగర మల్లేషం, బొమ్మగాని సతీష్,దొడ్డి శ్రీనివాస్, కందుకూరి సతీష్, చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, బోనగిరి రవి, బొమ్మగాని రవిందర్‌గౌడ్, పోలోజు రాజేందర్, బొప్పిశెట్టి భీమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కెసిఆర్

-బిజెపి మండల అధ్యక్షుడు పల్లె రమేష్‌యాదవ్

రమేష్‌యాదవ్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ములుగు, ఆగస్టు 18 (ప్రభాతవార్త): సంక్షేమ పథకాల పేరుతో సిఎం కెసిఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు పల్లె రమేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం వంటిమామిడి రాజీవ్ రహదారిపై ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌యాదవ్ మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరా లుగా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు ఆశపెట్టడం తప్ప అమలు చేసిందిలేదన్నారు. ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ, పెన్షన్లు, కొత్త రేషన్‌కార్డులు, దళితబంధు, బిసిబంధులు అమలుకు నోచుకోవడంలేదని, ఈ పథకాలు పేదలకు అందేలా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా, రాస్తారోకోతో ట్రాఫిక్ నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని బిజెపి నేతలను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వెంకటరమణ, మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రాంమోహన్‌గౌడ్, గజ్వేల్ కో-కన్వీనర్ మహేష్, కొండపాక మండల అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, వర్గల్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్, గజ్వేల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్, యువ మోర్చా కార్యదర్శి మహిపాల్, ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి, మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, నాయకులు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండో ఎఎన్ఎంల సమ్మెకు సిపిఐ సంఘీభావం

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

రెండో ఎఎన్ఎంలు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని హైదరా బాద్ రోడ్డులో ఎంపిడిఓ కార్యాలయంలో రెండో ఎఎన్ఎంలను క్రమబద్ధీ కరణ చేయాలని డిమాండ్‌చేస్తూ చేపట్టిన సమ్మె శుక్రవారంతో 3వ రోజుకూ చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ఎఎన్ఎంలకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కరోనా కష్టకాలంలో రెండో ఎఎన్ఎంలు ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించారని తెలిపారు. 16 ఏళ్లగా వారితో వైద్య సేవలు చేయించుకున్న ప్రభుత్వం నేడు లేనిపోని కొండిలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. రెండో ఎఎన్ఎంలను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. రెండో ఎఎన్ఎంలను క్రమబద్ధీకరణ చేసే వరకు సీపీఐ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అది రంగారెడ్డి, కిష్టపురం లక్ష్మణ్, సహాయ కార్యదర్శి బెక్కంటి సంపత్, తవుసూపల్లి భిక్షపతి, ఎఎన్ఎంలు భాగ్య, చంద్రకళ, కృష్ణవేణి, రజిత, మంజుల, రూప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు మహిళల రక్షణ చట్టాలపై అవగాహన

మాట్లాడుతున్న ఎస్ఐ చంద్రమోహన్

జగదేవ్‌పూర్, ఆగస్టు 18 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రమోహన్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు వెళ్లే టప్పుడు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థినిలను ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినట్లయితే షీటీమ్స్‌కు సమాచారం అందించి రక్షణ పొందాలని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి తల్లిదండ్రులను సైబర్ నేరగాళ్ళతో మోసపోకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ చాందికుమారి, షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, పోలీస్ సిబ్బంది మహేష్, లావణ్య, బాలకృష్ణ, లింగం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ మల్చింగ్ విధానంతో నీరు ఆదా : ఎవో

మర్కుక్, ఆగస్టు 18 (ప్రభాతవార్త): నీటి వనరులు తక్కువగా ఉన్న చోట తోటలు,కూరగాయలు సాగుచేయడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతు ల్లో ఒకటైన ప్లాస్టిక్ మల్చింగ్ విధానంతో నేలలోని తేమను కాపాడుకోవడం తో పాటు నీటిని ఆదా చేసుకోవచ్చని మర్కుక్ మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవల్లి గ్రామంలో ఎత్తయిన బెడ్స్‌పై మల్చింగ్ వేస్తూ మిరప సాగుచేస్తున్న రైతు జయకుమార్ పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివృష్టి, అనా వృష్టి పరిస్థితుల ప్రభావంవల్ల పెట్టుబడులు చేతికందక రైతులు నష్టపోతు న్నారని అన్నారు. ప్లాస్టిక్ మల్చింగ్ విధానంతో రైతులకు చాలా ఉపయో గాలు ఉన్నాయని, దీని ద్వారా మొక్క చుట్టూ భూమిలో ఉండే తేమ ఆవిరి కాకుండా నివారించడం జరుగుతుందని, 30 నుండి 40 శాతం నీటిని ఆదా చేసుకోవచ్చన్నారు. సూర్యరశ్మి నేరుగా కలుపు మొక్కలకు సోకకుండా చేయడం వల్ల కిరణజన్య సంయోగక్రియ జరగక 85 శాతం వరకు కలుపును నివారించవచ్చన్నారు. మొక్కలకు వాటి జీవితకాలమంతా అనుకూల సూక్ష్మ వాతావరణ పరిస్థితులు ఏర్పడి ఏపుగా పెరిగి మంచి నాణ్యతతో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు.ార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి విష్ణువర్ధన్, రైతు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కొమురవెల్లిలో పావన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సిద్ధిపేటలో పావన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సూర్యచంద్రవర్మ

చిన్నకోడూరులో పావన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సంఘం నేతలు

మిరుదొడ్డిలో పావన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సర్దార్ సర్వాయి పావన్నగౌడ్‌కు ఘన నివాళి

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

సర్దార్ సర్వాయి పావన్నగౌడ్ జయంతి వేడుకలను డీసీసీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎన్సాన్‌పల్లి చౌరస్తాలోగల ఆయన విగ్రహానికి బొమ్మల యాదగిరితో పాటు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కలిమొద్దీన్, శంకర్‌గౌడ్, దాస అంజయ్య, మార్క సతీష్ గౌడ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకిలో...

గౌడ సంఘం మండల అధ్యక్షుడు చెప్యాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తావద్ద సర్దార్ సర్వాయి పావన్నగౌడ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పావన్నగౌడ్ అశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమం లో ఎంపిటిసి మల్లేశం,బండారి రాములు, ఉపసర్పంచ్‌లు రాముగౌడ్, సంపత్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌గౌడ్, రాములుగౌడ్, మురళిగౌడ్, అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

నంగునూర్‌లో...

రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దార్ల అరాచకాలను సహించలేక కత్తి పట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పావన్నగౌడ్ అని పిఏసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్ అన్నారు. నంగునూర్ గ్రామ గౌడ సొసైటీ అధ్యక్షుడు రాజుగౌడ్ ఆధ్వర్యంలో పావన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం గౌడ సొసైటీ నూతన కమిటీ సభ్యులను రమేష్‌గౌడ్ శాలువాలతో సత్కరించారు. కార్య క్రమంలో సొసైటీ నాయకులు పురుషోత్తంగౌడ్, మల్లేశం గౌడ్, కోల యాదగిరిగౌడ్, కోల రామచంద్రంగౌడ్, జూకీర్ ఎల్లాగౌడ్, శ్రీధర్‌గౌడ్, గణేష్‌గౌడ్, నర్సింలుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణగౌడ్, కోల సాయిరాంగౌడ్, రంగు శ్రీనివాస్‌గౌడ్, కోల ఎల్లాగౌడ్, తాళ్లపల్లి రాములుగౌడ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయంలో సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఆయన విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పచ్చిమడ్ల స్వామిగౌడ్, మెరుగు కృష్ణగౌడ్, బత్తిని నరసింహులుగౌడ్, ముత్యం నర్సింలుగౌడ్, బాలరాజుగౌడ్, విజయకుమార్‌గౌడ్, నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

తొగుటలో...

తెలంగాణ తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను బహుజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన పోరాటా లను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తూంకుట 11వ వార్డు కౌన్సిలర్ కృష్ణగౌడ్, ఐలిగొండ చంద్రశేఖర్‌గౌడ్, బండారు రమేష్‌గౌడ్, అఖిల్‌గౌడ్, రమేష్, అనిల్, అరుణ్, మరుపల్లి మల్లేశంగౌడ్, మరుపల్లి సురేష్‌గౌడ్, రాకేష్‌గౌడ్, మరుపల్లి సాయికుమార్‌గౌడ్, మరుపల్లి రమేష్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, కంచర్ల అక్షయగౌడ్, అల్వాల కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరులో...

చిన్నకోడూరు గౌడ సంఘం, గౌడ్ యూత్ ఇధ్వర్యం లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నకోడూరులోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ, యూత్ సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్, పంజాల కాశీగౌడ్, గొట్టిపర్తి రవిగౌడ్, గొట్టిపర్తి రాజుగౌడ్, గణేష్‌గౌడ్, మిట్ట పల్లి శ్రీనివాస్‌గౌడ్, తాళ్లపల్లి పెద్దలింగం, చిన్నలింగం, గొట్టిపర్తి మనోహర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో...

దుబ్బాక నియోజకవర్గం అక్బర్‌పేట-భూంపల్లి మండ లంలోని భూంపల్లి గ్రామంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్, ఎంపిటిసి ఉమారాణిబాలాగౌడ్, బోయ శ్రీనివాస్, నరేష్‌గౌడ్, పావనియాదగిరిగౌడ్, అయితం శ్రీనివాస్ యాదవ్, గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మర్కుక్ మండలంలో...

మర్కుక్, ఆగస్టు 18 (ప్రభాతవార్త): సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని స్థాపించుకుం దామని బిఎస్పీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొండనోళ్ల నరేష్, కోశాధికారి మొండి కరుణాకర్ పేర్కొన్నారు. శుక్ర వారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను బిఎస్పీ మర్కుక్ మండలఅధ్యక్షుడు ఇసుకంటి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వేలాది మంది బహుజన విద్యార్థుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ దొర చేతుల్లో బందీ అయిందన్నారు. పావన్నగౌడ్ ఏ దొరల, ఆధిపత్య వర్గ భూస్వాముల నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడారో అదే పాలనను సిఎం కెసిఆర్ తెలంగాణలో కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ తొమ్మిదేళ్ళలలో గుర్తుకు రాని బిసిబంధు, ఎస్సీబంధు, మైనార్టీ బంధుల తో బహుజనులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా వారి ఆత్మహత్యలకు కారణమవుతున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శరదని రాము, అరుణ్, కొండనోళ్ళ వంశీ, శరదని శ్రీశైలం, కర్రోళ్ళ నవీన్, రాజంగారి భాను, బాలగిరి, తెడ్డు నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్ మండలంలో...

జగదేవ్‌పూర్, ఆగస్టు 18 (ప్రభాతవార్త): మండల కేంద్రంలో శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పావన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపిటిసిల జిల్లా ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పావన్నగౌడ్ చేసిన సేవలను జాతి మరువ రాదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్య క్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మండల కో-ఆప్షన్‌సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు, గొల్లపల్లి మాజీ సర్పంచ్ మహేందర్‌గౌడ్, జగదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్, బిఆర్ ఎస్ నాయకులు కొంపల్లి శ్రీను, ఉపసర్పంచ్ బింగి మల్లే శం, వార్డుసభ్యులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో పావన్నగౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

జగదేవ్‌పూర్‌లో పావన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

గజ్వేల్‌లో పావన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

పావన్నగౌడ్ సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్సీ

గజ్వేల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త): సర్దార్ సర్వాయి పావన్నగౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణం లో పావన్నగౌడ్ జయంతి వేడుకలను కల్లు గీతా పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు లింగంగారి రాజాగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పావన్నగౌడ్ చిత్రపటానికి ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించి జన్మదిన కేక్ కటిచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పావన్నగౌడ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, పిఏసిఎస్ చైర్మన్ జేజల వెంకట్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు నక్క రాములుగౌడ్, పంజాల రాజు, నక్క రేగొండ, కృష్ణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొగల్ రాజుల అరాచకాలను ఎదురించిన వీరుడు...

కొండపాక, ఆగస్టు 18, ప్రభాతవార్త : మొగల్ రాజుల అరాచకాలపై దండ యాత్ర చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ బహుజనుల పోరాట యోదుడు పాపన్న గౌడ్ అన్నారు.కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎంపిపి ర్యాగల సుగుణదుర్గయ్య,ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ అమరెందర్, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ, సర్పంచులు జయంతి నరేందర్, బచ్చల మహిపాల్, ఎంపిటిసిలు చింతల సాయిబాబా, భూములుగౌడ్,బిఆర్ఎస్ ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు పెద్దంకుల శ్రీనివాస్, మంచాల కనకరాములు, రెడ్డమైన రవీందర్, పాల భాస్కర్, పాల శంకర్, వివిధ గ్రామాల సర్పంచులు, కుకునూరుపల్లి గౌడ సంఘం యువజన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వెలికట్ట క్రాసోడ్డులో, వెలికట్ట గ్రామం లో పావన్నగౌడ్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులరి ంచారు.

మేలైన విత్తనాల గురించి రైతులకు అవగాహన

జగదేవ్‌పూర్, ఆగస్టు 18 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ జోగిపేట వారి ఆధ్వర్యంలో ఎల్‌ఈడి స్క్రీన్‌పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు మేలైన విత్తనాలను అందించడమే ధ్యేయంగా టిఎస్ సీడ్స్ సంస్థ పనిచేస్తుందని, శనగ, వరి, మినుములు, పెసర, వేరుశనగ వంటి మేలైన రకాల విత్తనాలను తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ అందిస్తుందని, విత్తనాలు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలలో లభిస్తాయని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా రీజినల్ మేనేజర్ కె.కోటిలింగం, ఫీల్డ్ ఆఫీసర్ ఆసిఫ్, ఆర్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సత్తిరెడ్డి, రైతులు కిష్టయ్య, వెంకటచారి, ఆంతోని, బాపురెడ్డి, పాండు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందజేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

మెదక్, ఆగస్టు18 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ రైతుబంధు, దళితబంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్లాల విజయ్, నందారెడ్డి, మహిళా నాయకురాలు బెండె వీణ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

కొండపాక, ఆగస్టు 18, ప్రభాతవార్త : ముదిరాజులు అందరూ ఏకమై రాజకీయశక్తిగా ఎదగాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్య క్షుడు కొట్టాల యాదగిరి అన్నారు. శుక్రవారం దుద్దెడ ఎల్లమ్మ దేవాలయం అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు యామ ధర్మముదిరాజ్, ప్రధాన కార్య దర్శి సిద్దిపేట పట్టణ కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముదిరాజ్‌లు రాజకీయ చైతన్యవంతులు కావా లని కోరారు. ముదిరాజ్‌లు రాష్ట్రంలో ఆధిక జనాభా ఉండడమే కాకుండా 50 లక్షల ఓటర్లు ఉన్నారని తెలిపారు. క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను వేసి బలోపేతం చేయాలని సూచించారు. సంఘం ప్రతిష్టకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం కొండపాక మండల నూతన కమిటీని నియమించారు. అధ్యక్షుడుగా జిర్ర రాజు, ఉపాధ్యక్షుడుగా పిట్ట దర్గయ్య, నీల వెంకటేష్, చింతల యాదగిరి, నేతి పాండు, చెంది మల్లికార్జున్, అర్జున్‌పట్ల కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా పాతార్ల కొండల్, సహాయ కార్యదర్శులుగా తేలు భాస్కర్, యామ రాజు, నల్ల యాదగిరి ముదిరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువజన సంఘం మండల అధ్యక్షుడుగా సున్నం భాస్కర్, ఉపాధ్యక్షుడుగా నాగరాజు, యామ లవ కుమార్, గొడుగు కనకయ్య, యాదగిరి, నీల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా బాలకిషన్, సహాయ కార్యదర్శిగా అంజనేయులు, యమ అనిల్, రాగుల నర్సింలు, కనకరాజు ముదిరాజ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సభ్యులు తోట్ల పరశురాములు, చిలుముల నరహరి, దామా శంకరయ్య, జగపతి నాగరాజు, రామ్మోహన్, చిలుముల వెంకటేశం, మైలరాం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలి

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కొండపాక, ఆగస్టు 18, ప్రభాతవార్త : ఉద్యోగ భద్రత కల్పించి జిఓ 60 ప్రకారం వేతనాలు పెంచాలని సివటియూ జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాల్‌నర్సయ్య అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్స్, నాన్ టీచింగ్ సిబ్బంది తక్కువ వేతనంతో పదిసంవత్సరాల నుండి పని చేస్తున్నరన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి, పర్మనెంట్ చేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. మోడల్ స్కూల్‌లో జిఓ 60ని అమలు చేస్తు హస్టల్ సిబ్బందికి అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఎస్ఎస్ఎ ఉద్యోగుల వలె అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.పెండింగ్ వేతనాలు వెంటనే విడు దల చేయాలని, 8 గంటల డ్యూటీ చార్టును అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదనపు సిబ్బందిని నియమించి పని భారన్ని తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో బర్మ కొమురయ్య, స్కూల్ అండ్ హస్టల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ స్వాతి, రేణుక, తనుజ, సుజాత, బాల్‌బాయ్, కాశీనాథ్, శారద, మంజుల, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి

చిన్నశంకరంపేట,ఆగస్టు 18, ప్రభాతవార్త: బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ప్రతి పల్లెను అభివృద్ధి చేసినట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు అన్నారు. శుక్రవారం సూరారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మనబడి ద్వారా నిర్మించనున్న అదనపు గదులకు భూమి పూజ నిర్వహించారు. వైద్య ఉప కేంద్ర భవనంతో క

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

కంచుకోట ఖాళీ.. బిఆర్ఎస్ పార్టీలో చేరిక

నారాయణఖేడ్, ఆగస్టు 18 ప్రభాతవార్త: నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ గ్రామస్థులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సమక్షంలో బారస తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు, కార్యకర్తలు భారాస పార్టీ చేపడుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ విడీ భారాసలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడిన వారికి భారాస కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు వార్డు సభ్యులు గైని సాయిలు, గైని విఠల్, దేవిదాస్, చాకలి హన్మంతు, చాకలి నర్సింలు, చాకలి కిష్టయ్య, మోసిన్, గోవింద్, శ్రీనివాస్, బాబా, రహీంపాష, అశోక్,మోహన్, తదితర 30 కుటుంబాలకు చెందిన వారు 200 మందికి పైగా బారాస పార్టీలో చేరారు. ఎంపీటీసీ విఠల్, పారీ సినియర్ నాయకులు సాయిలు, నాయకులు కృష్ణ, బైపాల్, శంకర్, అమేర్, శంకర్‌రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చాయ్‌పే చర్చలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మనూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త: మండలంలోని అతిమ్యాల్ గ్రామంలో శుక్రవారం చాయ్‌పే చర్చలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని అందరితో కలిసి చాయి తాగుతూ గ్రామాభివృద్ధిపై ప్రజలతో ఆరా తీశారు. తమతో కలసి ఎమ్మెల్యే టీ కొట్టులో చాయి తాగడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. అంతకు ముందు గ్రామంలో కొనసాగుతున్న అంబేద్కర్ భవన నిర్మాణం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. గ్రామంలో పంటల సాగు ఎలా ఉందని, దిగుబడి ఏ మేరకు వచ్చే అవకాశాలు ఉన్నాయని, గ్రామంలో కొనసాగుతన్న అభివృద్ధి పనులపై, గ్రామానికి కావాల్సిన సౌకర్యాలపై గ్రామస్థులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, సర్పంచ్ అంబిక నర్సింలు పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో 5 కే రన్

పుల్కల్, ఆగస్టు 18, ప్రభాతవార్త: ఈ నెల 19వ తారీఖున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో 5కే రన్, ర్యాలీలు నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు రన్, ర్యాలీ నిర్వహించాల్సి ఉంది. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించనున్నారు. గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు.

తిమ్మక్కపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

తిమ్మక్కపల్లి నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు

రాయపోల్,ఆగస్టు18 ప్రభాతవార్త : రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పేటి సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నిక నిర్వహించారు. తిమ్మక్కపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా మాదాసు ప్రభాకర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా కొండపురం నాగార్జున, యూత్ అధ్యక్షులుగా తోడంగి ప్రశాంత్, మహిళ అధ్యక్షురాలుగా సత్తుగారి జ్యోతి, కిసాన్ సెల్ అధ్యక్షులుగా పోట్టెళ్ల యాదగిరి,ఓబిసి అధ్యక్షులుగా సత్తుగారి నరసింహారెడ్డి, మత్స్యకారుల అధ్యక్షులుగా ఇప్ప నాంపల్లి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా రమేష్, ఎన్ఎస్‌యూఐ ప్రెసి డెంట్‌గా ఉడిది కరుణాకర్,జనరల్ సెక్రెటరీగా ఇప్ప ఆనందం,మైనార్టీ అధ్యక్షులుగా సైదులు,సోషల్ మీడియా అధ్యక్షులుగా మచ్చ కరు ణాకర్, బూత్ కమిటీ మెంబర్లుగా తుప్పతి ఎల్లం,ఇప్ప వెంకటయ్య, ఇప్ప ప్రశాంత్,మాదాసు ప్రవీణ్, తృప్తి అశోక్, తుప్పతి కరుణాకర్‌లుగా ఎన్నికైనట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, ఉపాధ్యక్షులు దయాకర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి, కొత్తపల్లి కృష్ణాగౌడ్,కాంగ్రెస్ సినియర్ నాయకులు పోట్టెళ్ల మల్లేశం,కురెళ్లి రాజేందర్, సత్తు అశోక్‌రెడ్డి,కె. దయాకర్, ఇప్ప మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన సంతోషిమాత ఆలయం

సిద్దిపేట రూరల్, అగస్టు 18, ప్రభాతవార్త : సిద్దిపేట పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం శ్రావణ మాసం మొదటి శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకం అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిటిడి మాజీ బోర్డు సభ్యులు మురంశెట్టి రాములు కుటుంబీకులు అలయానికి అవు దూడను అప్పగించారు. దీంతో పాలక మండలి చైర్మన్, సభ్యులు, భక్తులు గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయానికి గోమాతను అప్పగించిన రాములు కుటుంబీకులకు చైర్మన్, పాలక మండలి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు అన్నదాన వితరణ చేశారు. అనంతరం అలయ చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్ మాట్లాడుతూ గోమాతను పూజించడం వలన సకల దేవతలను పూజించిన ఫలమును పొందుతామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అలయ మాజీ చైర్మన్ కాచం కాశీనాథ్, పాలక మండలి సభ్యులు గాదగోని సత్యంగౌడ్, కామని ప్రభాకర్, అమర్‌నాథ్, కళ్యాణి, సువర్ణ, అర్చకులు రామకృష్ణ, సాయి, పాండే, మాజీ ధర్మకర్త మాధురి, సొప్పదండి రాము, సిబ్బంది శంకర్, వాసు సేవకులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు

-పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పిఎం రాజు

సదాశివపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: పిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు, వికలాంగులకు ఉచిత బస్ పాస్‌ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. విద్యా సంస్థలకు బస్సుల్లో టికెట్లు కొని వెళ్లలేని నిరుపేదలకు బస్‌పాస్‌లు ఎంతగానో ప్రయోజనం చేకూరుస్తాయని పిఎంఆర్ పౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు అన్నారు. పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 350 మంది నిరుపేదలకు బస్‌పాస్‌లు అవసరమని ఆర్టీసి అధికారులతో తెలుసుకున్న పులిమామిడి రాజు వెంటనే స్పందించి ఆర్టీసికి బస్‌పాస్‌ల జారీకి అవసరమైన డబ్బులను రాజు చెల్లించి బస్‌పాస్‌లను పంపిణి చేయించారు. బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహిస్తున్న బిఎస్పి నాయకులు

పాపన్నపేటలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

సదాశివపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం సర్వాయి పాపన్న 747వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ మహాసభ జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న సమాజానికి అందించిన సేవలను ఆ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొత్తాపూర్ శ్రీనివాస్, అనంతసాగర్ ఎంపిటిసి సభ్యులు ప్రభాకర్, ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల రమేష్, బోయిని సుధాకర్, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

సదాశివపేట పట్టణంలో...

సదాశివపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ దుర్గా భవాని మాత ఆలయ పరిసరాల్లో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ పాపన్న అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందంగా ఉందని ప్రభుత్వ తీరును కొనియాడారు. యువత సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి చేరుకున్న ప్రజలకు పండ్లు, బ్రద్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో కౌండిన్య సంఘం అధ్యక్షులు కోవూరి రామన్న గౌడ్, మాజీ కౌన్సిలర్లు నల్ల జయరాములు గౌడ్, నల్ల సత్యం గౌడ్, న్యాయవాది వై భవంతరావు, ఎర్ర వీరేందర్ గౌడ్, పెదనద నరసింహాలు గౌడ్, కోవూరి రాఘవేందర్ గౌడ్, కనిగిరి ధనంజయ గౌడ్, మద్దికుంట యాదగిరి గౌడ్, తంగడపల్లి ప్రవీణ్‌గౌడ్, నల్ల కాశీగౌడ్, కరాటే మాస్టర్ అశోక్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలో...

జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: సర్దార్ సార్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలు బిఎస్పి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పి పాలక ఇంచార్జి సిద్దు రావణ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ సమాజానికి అందచేసిన సేవలను కొనియాడారు. సర్వాయి 54జఠపాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని సూచించారు. బహుజనులు ఏకం అయి బహుజన రాజ్యం కోసం పోరాటం చేస్తామని, నిరంకుశ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లె గద్దె దించడం తధ్యమన్నారు. కార్యక్రమంలో బిఎస్పి నాయకులు గోపాల్, అసెంబ్లి ఇంచార్జి సతీస్, కార్యదర్శి రాహుల్, జిల్లా, అసెంబ్లి, మండలాల నాయకులు ఈ విఠల్‌గౌడ్, ధనరాజ్ గౌడ్, రంగయ్య గౌడ్, రాజు, చిరు మోహన్, ప్రదీప్, యాదగిరి, మోజెస్, బన్నీ, అరుణ్, గోపాల్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట మండలంలో...

పాపన్నపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: బహుజనుల హక్కుల కోసం పోరాడిన దీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద, మండలంలోని మల్లంపేటలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామాల నుంచి బైక్ ర్యాలీగా బయలు దేరి జిల్లా కేంద్రమైన మెదక్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, నరసింహులు గౌడ్, నరేందర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కిష్టగౌడ్, బాబాగౌడ్, ప్రవీణ్‌గౌడ్, ప్రసాద్ గౌడ్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజ్ వీరేష్

ఇన్నోవా లారీ ఢీ.. ఇద్దరి మృతి

జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: అతివేగం ఇద్దరి నిండు ప్రాణాలను బలిగొన్నది. శుక్రవారం తెల్లవారు జాము సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ సమీపంలో ఇన్నోవా కారు, లారీలు ఢీకొన్న సంఘటలో ఇద్దరు వ్యక్తులు అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డారు. పట్టణ సిఐ బి రాజు, ఎస్ఐ కే శ్రీకాంత్‌ల కథనం ప్రకారం... జహీరాబాద్ బీదర్ రోడ్డు మార్గంలోపట్టణ సమీపంలోని దర్గా వద్ద జహీరాబాద్ వైపు వస్తున్న ఇన్నోవా (టిఎస్ 09 ఈడి 4307) కారు రోడ్డుపై ఆగిఉన్న లారీని బలంగా ఢీకొందన్నారు. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కర్ణాటకలో బీదర్ పట్టణానికి చెందిన అవిరాజ్, వీరేషీలు తీవ్రంగా గాయాలకు అక్కడికి అక్కడే కానరాని లోకాలకు చేరిపోయారన్నారు. రోడ్డుపై నిర్లక్షంగా లారీని నిలిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. ప్రమాద స్థలాన్ని డిఎస్పి రఘు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. జాతీయ రహదారులపై ఎక్కడ పడికే అక్కడే వాహనాలను నిలుపరాదని సిఐ రాజు సూచించారు.

పాఠశాలకు ఉపాధ్యాయుడి భార్య విరాళం

న్యాల్‌కల్, ఆగస్టు 18, ప్రభాతవార్త: ఆర్థిక సమస్యలతో విద్యార్థులు మధ్యలో చదువును ఆపేయకుండా ఉపాధ్యాయుడి భార్య తన వంతుగా ఆర్థిక చేసిన సంఘటన మండలంలోని చాల్కి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల మీన కథనం ప్రకారం... పాఠశాలలో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులు మణికుమార్ సతీమణి జె పద్మిని పాఠశాలలో తల్లిదండ్రులు లేని విద్యార్థులు విద్యా సమాగ్రి (పుస్తకాలు, పెన్నులు,పలకలు, పుస్తకాలు, డ్రెస్సులు, బూట్లు, పైతాపులు, పరీక్ష రుసుము లాంటివి) అందుకోక అవస్థలు పడి చదువుకు స్వస్తి పలకకుండా ఉండాలన్న సదుద్దేశంతో పాఠశాలకు 20వేల రూపాయల చెక్కును పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సాయిలుకు అందించినట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లే చేరిన నాయకులు

నాగల్‌గిద్ద, ఆగస్టు 18, ప్రభాతవార్త: మండలంలోని కారముంగి గ్రామానికి చెందిన 46 కుటుంబాలకు చెందిన 3వందల మందికి పైగా కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో నాయకులు ప్రహలాద్ ఆధ్వర్యంలో కారెక్కారు. పార్టీలో చేరిన యేశప్ప గుగురే, శిరోమణి హల్గే, శిరోమణి గుడురే, యేషప్ప, కల్గిదొడ్డి విమల్ విన్, ధన్‌రాజ్ డబ్కే స్వామిదాస్, మల్గే సంజీవ్, రాజు హల్గే, చండే మోహన్, బాబు అడురే, కల్లప్ప గుడురే, హుల్గే చిన్నన్న, హల్గే శంకర్, బాబు హుల్లప్ప, ముల్గే తుక్కప్ప, కెల్గిదొడ్డి సుభాష్, కెల్గి దొడ్డి దేవిదాస్, బాబు టైలర్, అడురే జీవన్, సతీష్, ప్రకాష్, అడురే నర్సింగ్, పద్మ, కంటెప్ప, భీమా, టకురే సుభాస్, కంటెప్ప, కుంబర్ పండరి, కుంబర్ కిస్టు, తిప్పన్న, కుమ్మరి లక్ష్మణ్, గౌలి నాందేవ్, వజీర్ ఖాన్, అడురే బాలప్ప తదితరులను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, ఎంపిటిసి సభ్యులు గడ్డే రమేష్, అశోక్ పాటిల్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు బాలాజీ పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

పుల్కల్, ఆగస్టు 18, ప్రభాతవార్త: మండలంలోని గొంగ్లూర్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను శుక్రవారం మండల విద్యాధికారి డి అంజయ్య అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల మన ఊరు మన బడి పథకంలో ఎంపిక కావడంతో కార్పోరేట్ పాఠశాలలను తలదన్నేలా మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందని అంజయ్య పేర్కొన్నారు. 100 శాతం హాజరు పెంచేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని, అందుకు తల్లిదండ్రులు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరి, విజయ్‌కుమార్ కెజిబివి ప్రత్యేక అధికారి ఇందిరా, సిఆర్‌పి వినయ్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

జోగిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: గత రెండు రోజులక్రితం రోడ్డుప్రమా దానికిగురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతిచెందినట్లు జోగిపేట ఎస్ఐ గైబప్ప తెలి పారు. మండల పరిధిలోని నేరెడిగుంట గ్రామానికి చెందిన యాదగిరి 55 రెండు రోజులక్రితం తన దిచక్రవా హనంపై జోగిపేటుకు బయలుదేరాడు. కాగా డాకూరు శివారులోకి రాగానే అదుపుతప్పి బైకుపై నుంచి పడి తీవ్ర గాయాల య్యాయి. ఈ మేరకు అతనిని సంగారెడ్డి ఆసుపత్రి నుంచి హైద్రాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. ఆయన కొడుకు శేఖర్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశారు.

మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఎస్ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ నేతృత్వంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ మోయిస్, నాయకులు అక్బర్, మాజీ కౌన్సిలర్ ఫక్రుద్దీన్‌లు తమ అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి హరీష్‌రావు పార్టీలో చేరిన నాయకులకు సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎర్పుల నరోత్తం, నామ రవికిరణ్, బాసిత్, షాకి వస్తాద్, తాజుద్దీన్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఓపన్ స్కూల్‌లో చేరుదాం.. విద్యను అందుకుందాం

జడ్పీహెచ్ఎస్‌లో ఓపెన్ స్కూల్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పుల్కల్, ఆగస్టు 18, ప్రభాతవార్త: సమయం, సౌకర్యాలు అందుబాటులో లేక పాఠశాలకు వెళ్లి చదువుకోలేకపోయిన వారికి ఓపెన్ స్కూల్ ఒక వరం లాంటిదని ఓపన్ స్కూల్ కో-ఆర్డినేటర్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పుల్కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ గోడ పత్రికను ఆవిష్కరించిన సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ఓపన్ స్కూల్‌లో 10, 12లో విద్యను అందుకున్న వారి దృవపత్రాలు రెగ్యూలర్‌గా చవువుతున్న వారితో సమానమని పేర్కొన్నారు. ఈ నెల 31వ తారీఖు వరకు ప్రవేశాలు పొందాలని సూచించారు. పూర్తి వివరాలకు 9951252 583/ 9866771118లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రవికుమార్, అసిస్టెంట్ కో-ఆర్డినేటరన అమృతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ధ్యేయం!

అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్

స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రెడ్డిపల్లి బ్రహ్మయ్యకు చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్

జోగిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి కేసిఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అన్నారు. శుక్రవారంనాడు జోగిపేటలోని విశ్వబ్రాహ్మణ స్వర్ణకార భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క వర్గాన్నికూడా ఉపేక్షించకుండా అందరి అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తుంది బిఆర్ఎస్ ప్రభుత్వనేనని ఆయన స్పష్టం చేశారు. అందులో భాగంగానే కులసంఘాలకు కూడా కమ్యూనిటి భవనాల నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు చేస్తుందని, ఈమేరకు జోగిపేట స్వర్ణకారుల సంఘం భవనానికి కూడా ఈపాటికే రూ. 8లక్షలు మంజూరు చేశామని, అవసరంమేరకు మరికొన్ని నిధులు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం స్వర్ణకారుల సంఘం భవనానికి మంజూరైన నిధుల చెక్కును స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు రెడ్డిపల్లి బ్రహ్మయ్యకు ఎమ్మెల్యే క్రాంతికిరన్ అందచేశారు. స్వర్ణకారుల సంఘం ఉపాధ్యక్షులు చౌదరిపేట ప్రభాకర్, కార్యదర్శి విఠల్, సహాయ కార్యదర్శి బాణాల ప్రవీన్‌కుమార్, కోశాధికారి టేక్మాల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు

సిద్దిపేట రూరల్, అగస్టు 18, ప్రభాతవార్త : రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు పాలక మండలి సభ్యులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి 24వ వార్డులో నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురికి కాల్వల్లో, ఖాళీ స్థలాల్లో, రోడ్లకు ఇరువైపుల పడేసిన చెత్త, చెదారాన్ని, ప్లాస్టిక్ వస్తువులను ఏరివేశారు. అనంతరం చెత్త, చెదారాన్ని, ప్లాస్టిక్ వస్తువులను మురికి కాల్వల్లో, ఖాళీ స్థలంలో, రోడ్లపై వేయకుండా మున్సిపాల్ వాహనానికి అందించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని కోరారు. సిద్దిపేట పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, నాయిని చంద్రం, నాగరాజురెడ్డి, సాయన్నగారి సుందర్, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బిఆర్ఎస్ శ్రేణులు గూడాల శ్రీకాంత్‌గౌడ్, కాటం రఘురామ్, దరిపల్లి శ్రీను, బండం శ్రీనివాస్‌రెడ్డి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

చెక్కుల పంపిణీలో కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త: పేదింటికి పెద్దన్నగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖ ర్‌రావు వ్యవహరిస్తూ అందరికి అండగా ఉంటున్నారని సంగారెడ్డి మాజీ ఎమ్మె ల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి చింత ప్రభా కర్ ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో డిప్యూ టీ తహసీల్దార్ విజయలక్ష్మి, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి, కంది మండల జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్ వెంకటేష్, కౌన్సిలర్ రామప్ప, మల్లేశం, ఆర్ఐ ప్రవీణ్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ ప్రభు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రమైన కందిలో..

కంది, ఆగస్టు 18, ప్రభాతవార్త: మండలంలోని (కంది, చేరియాల్ చిద్రుప్ప, జుల్‌కల్, మక్తాల్లూర్, బేతోల్, మామిడిపల్లి, కౌలమ్‌పేట్, కలివేముల, కాశీపూర్) 10 గ్రామాలకు చెందిన 16 మంది లబ్దిదా రులకు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బ